నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం, 19 జనవరి, 2024 | పేజీలు - 4

# వృద్ధ కళాకారులు లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలి

**● డిపిఆర్ఓ సీతారాం**



**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్): జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి:** సాంస్కృతిక శాఖ ద్వారా పెన్షన్ పొందుతున్న వృద్ధ కళాకారులు ఈనెల 31 లోపు లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఇవ్వాల్సిన లైఫ్ సర్టిఫికెట్ ను కొంతమంది మాత్రమే ఇచ్చారని ఆయన తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ తీసుకొని వారు తమ ఆధార్ కార్డు తీసుకుని నేరుగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి వస్తే అక్కడే ఆధార్ కార్డు తో పాటు కళాకారుని చూసి తామే స్వయంగా లైఫ్ సర్టిఫికెట్ జారీ చేస్తామని తెలిపారు.

# 'పాలకుర్తి'ని ఓ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం



## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 18:** మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మండల స్థాయి రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిండ్ల యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.... నాయకులందరి సమిష్టి కృషితోనే పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి చరిత్ర సృష్టించామన్నారు. అదే సమిష్టి కృషితో పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాల్లోని ప్రధాన సమస్యలను గుర్తించి తమకు తెలియజేయాలని నాయకులను,కార్యకర్తలను కోరారు.మీ అందరి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కంకణ బద్ధులమై ఉన్నామన్నారు. ఏ ఒక్కరు కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆరు గ్యారంటీల సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రతి కార్యకర్త వాలంటీర్ల పనిచేయాలన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే కాబట్టి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించాలని కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.

### కన్నుల పండుగగా కొనసాగుతున్న..

# ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు

- ఉమామహేశ్వర కొండపై స్వామివారి నంది వాహన సేవ ఊరేగింపు
- భోగ మహేశ్వరం నుండి ఉమామహేశ్వరుని క్షేత్రం వరకు ఆర్టీసీ బస్సులు
- శివలింగాన్ని దర్శించుకున్న మైనార్టీ మహిళలు



వివరాలు 2లో



# రంగాపూర్ హజ్రత్ నిరంజన్ షావలి దర్గా ఉత్సవాలు

## పాల్గొన్న టిసిసిపి ఉపాధ్యక్షుడు మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ

# కన్నుల పండుగగా కొనసాగుతున్న ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు







- ఉమామహేశ్వర కొండపై స్వామివారి నంది వాహన సేవ ఊరేగింపు
- భోగ మహేశ్వరం నుండి ఉమామహేశ్వరుని క్షేత్రం వరకు ఆర్టీసీ బస్సులు
- శివలింగాన్ని దర్శించుకున్న మైనార్టీ మహిళలు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్): చారకొండ వెంకటేష్, జనవరి 18:** ఉమామహేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 15వ. తేదీ నుండి 22వ. తేదీ వరకు కన్నుల పండుగగా కొనసాగున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఉత్సవాలకు హిందూ ముస్లిం అనే భావన లేకుండా ప్రతి ఒక్కరు శివ క్షేత్రానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఇదే సమయంలో జనవరి 17 నుండి రంగాపూర్ గ్రామం లోని నిరంజన్ షావలి దర్గా ఉత్సవాలు 15 రోజులపాటు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. ఒకేసారి ఇటు ఉమామహేశ్వరం, అటు నిరంజన్ షావలి దర్గా ఉత్సవాలు ప్రతి ఏటా కొనసాగుతుండడం వల్ల హిందూ, ముస్లింలు పెద్ద ఎత్తున ఉత్సవాలకు పాల్గొని తమ తమ కోరికలను తీర్చుకుంటున్నారు. నిరంజన్ షావలి జరగను దర్శించుకున్న అనంతరం మైనార్టీ మహిళలు పెద్ద ఎత్తున ఉమామహేశ్వర క్షేత్రంలో కొలువైన శివయ్య దగ్గరికి వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. గురువారం రోజు ఉమామహేశ్వర క్షేత్రానికి మైనార్టీ మహిళలు క్షేత్రానికి చేరుకొని కొలువుదీరిన శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కొండపైన స్వామివారి నంది వాహనసేవ ఊరేగింపు.....**

గురువారం ఉదయం 9 గంటలకు గవ్వంతర పూజలు, అమ్మవారికి అభిషేకము, సహస్రనామ అర్చన, కుంకుమార్చన, రుద్రాభిషేకం, రుద్ర హెూమము, సాయంత్రం 5 గంటలకు సాయమౌపాసన, శ్రీ సూక్త దుర్గా సూక్త హెూమము, స్వామివారి నంది వాహన సేవ మురుగయాత్ర వినోదము, నీరాజనం, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలు కన్నుల పండుగగా కొనసాగాయి. ఈ ఉత్సవాలను తిలకించేందుకు వేలాదిగా భక్తులు స్వామివారి నంది వాహన సేవ పల్లకిలో పాలుపంచుకున్నారు. శివ క్షేత్రం నుండి ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్, ఈవో శ్రీనివాసరావు సమక్షంలో కొండపైన బ్యాండు భజంత్రీలతో స్వామివారి ఊరేగింపు పల్లవి చేపట్టారు. ముందుగా స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించారు.

**భోగ మహేశ్వరం నుండి కొండపైకి ఆర్టీసీ బస్సులు...**



భోగ మహేశ్వరం హనుమాన్ ఆలయం నుండి కొండపైన వెలిసిన శివయ్య దగ్గరికి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుంట భక్తుల సౌకర్యార్థం కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక ఈ ఉత్సవాలను తిలకించేందుకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# శ్రీరంగాపురం ఆలయాన్ని శుద్ధి చేసిన బిజెపి నాయకులు



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) : జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి:** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగనాథ స్వామి ఆలయాన్ని బిజెపి నాయకులు శుద్ధి చేశారు. ఆలయంలో లోపల వెలుపల ఊడ్చి నీటితో పరిశుభ్రం చేశారు. ఈనెల 22న దేశ ప్రధాని నరేంద్ర మోడీ అయోధ్యలో బాల రాముడికి ప్రాణ ప్రతిష్ట చేస్తుండడంతో ప్రతి దేవాలయాన్ని శుద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము తెలిపారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోసం ప్రపంచ దేశాలు 500 సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్నాయని అందుకు అనుగుణంగా ఈనెల 22న అందరి కల నెరవేరుతుండడంతో ప్రతి దేవాలయాన్ని పరిశుభ్రం చేసే కార్యక్రమం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, జిల్లా అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ ప్రవీణ్ ఓ బి సి అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి జిల్లా కార్యదర్శి రామ్మోహన్ శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు ఆంజనేయులు పెబ్బేరు మండల అధ్యక్షులు భగవంతు యాదవ్ సీనియర్ నాయకుడు ఓం ప్రకాష్ చారి జగదీశ్వరయ్య స్వామి దేవేందర్ నాయుడు మురళీధర్ చారి విష్ణు నాగరాజ్ యాదవ్ సర్వేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రంగాపూర్ హజ్రత్ నిరంజన్ షావలి దర్గా ఉత్సవాలు

- కన్నుల పండుగగా గంధోత్సవం
- విద్యుత్ అలంకరణలతో గంధోత్సవ ఊరేగింపు
- గందోత్సవాన్ని తిలకించేందుకు తరలివచ్చిన వేలాది భక్తులు
- పాల్గొన్న టిసిసిపి ఉపాధ్యక్షుడు మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ







**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి, నేటి పోకస్ న్యూస్, చారగొండ వెంకటేష్ జనవరి 18:** ప్రతి ఏటా అచ్చంపేట నియోజకవర్గం రంగాపురం గ్రామంలో అజ్రత్ నిరంజన్ షావలి దర్గా ఉత్సవాలు 15 రోజులపాటు అంగరంగ వైభవంగా కొనసాగనున్నయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలు ప్రతి సంవత్సరం జనవరి 17వ. తేదీ నుండి 15 రోజులపాటు హిందూ ముస్లిం ప్రాతికగా కొనసాగుతాయి. బుధవారం అచ్చంపేట, ఉప్పునుంతల, అమ్రాబాద్, మన్ననూరు గ్రామాల నుండి గందోత్సవాలు విద్యుత్ అలంకరణలతో ఊరేగింపుగా బయలుదేరాయి. ప్రతి గ్రామం నుండి నిరంజన్ షావలి దర్గాకు గందోత్సవాల మధ్య స్వామివారికి పళ్ళు, పూలు, గంధం, దట్టి సమర్పిస్తారు. బుధవారం రాత్రి అంతా ఆయా మండలాల గ్రామాలలో జాగారంలు ఉంటూ స్వామివారి ఊరేగింపులో పెద్ద ఎత్తున బాణసంచా పేలుస్తూ, గంధోత్సవమును రంగాపురం అజ్రత్ నిరంజన్ షావలి దర్గా దగ్గరకు తీసుకువెళ్లి స్వామివారికి సమర్పిస్తారు. హైదరాబాదు నుండి ఈ గందోత్సవం సందర్భంగా గుర్రపు పల్లకి ఎన్ని తీసుకువచ్చి అందులో మైనార్టీ మత పెద్దల సమక్షంలో పూజ సామాగ్రిని దరగ దగ్గరికి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. గంధత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ టి పి సి సి ఉపాధ్యక్షుడు మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గందోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా మైనార్టీ మత పెద్దలు టి పి సి సి ఉపాధ్యక్షుడు మల్లు రవి, ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణకు మర్యాదపూర్వకంగా శాలువాలు కప్పి ఘనంగా





సన్మానించారు. అనంత అనంతరం గందోత్సవం ఊరేగింపులో పాలుపంచుకొని యువకులతో చిందేశారు.

# ప్రైవేటు ఆసుపత్రుల్లో సాధారణ కాన్పుల సంఖ్య పెంచాలి

● ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులకు సూచించిన జిల్లా వైద్యాధికారి



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి:** వనపర్తి జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు సాధారణ కాన్పుల సంఖ్యను పెంచాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రైవేట్ వైద్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రులకు వచ్చే గర్భిణీలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజు 300 నుంచి 500 గ్రామ్స్ అదనపు కేలరీలు 15 గ్రామ్స్ ప్రోటీన్స్, 10 గ్రాముల కొవ్వు పదార్థాలు ఆహారంలో ఉండే విధంగా వారికి సూచనలు చేయాలని కోరారు. గర్భిణీగా ఉన్న సమయంలో నీటిని బాగా తీసుకోవాలని ప్రతి రోజు ఆకుకూరలు పాలు పండ్లు తప్పనిసరిగా తీసుకునేట్లు చర్యలు చేపట్టాలని కోరారు. వేపులు ్, ఫాస్ట్ ఫుడ్, చిప్స్ లాంటివి తీసుకోకుండా శారీరక వ్యాయామం యోగ మెడిటేషన్ తీసుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. గర్భంతో ఉన్న మహిళలు రక్తహీనత లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి చంద్రయ్య హెల్త్ ఎడ్యుకేటర్ జె. మధు, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ మోహన తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావుకు ఘన నివాళి

● రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

● తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు బి రాములు



**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ జనవరి 18..** తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి 28 వ వర్ధంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం రోజు అంబేద్కర్ చౌరస్తా వద్ద నందమూరి తారక రామారావు చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు బి రాములు అనంతరం వారు మాట్లాడుతూ సినీ రంగంలో రారాజుగా వెలుగొందుతూ ప్రజలకు సేవ చేయాలన్న తపనతో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చిన మహోన్నత శక్తి తెలుగు వారి కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పిన తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక అని డాక్టర్ నందమూరి తారక రామారావు గారు అని అన్నారు పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసిన మహనీయులు ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల పెన్నిధి అని తెలిపారు అధికారంలోకి వచ్చి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి మహనీయులు ఎన్టీఆర్ అని కొనియాడారు ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోతారని అన్నారు ప్రతి పేదవారికి కూడు గూడు గుడ్డ ఉండాలని దానితోపాటు అధికారంలోకి రావడంతోనే ప్రతి మహిళకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం వంటి సంస్కరణలు తీసుకురావటం ఎన్టీఆర్ కి దక్కింది తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వనపర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య యాదవ్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల మండల అధ్యక్షులు రాము పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ ఉపాధ్యక్షులు శ్రీరామ్,హెూటల్ బలరాం చిట్యాల బాలరాజు కాగితాల లక్ష్మయ్య ఎండి దస్తగిరి కొత్త గొల్ల శంకర్ అబ్బాయి పల్లి పల్లి బాలయ్య వేణుగోపాలకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వరా?

● బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి:** వనపర్తి మండలం చిట్యాల గ్రామానికి చెందిన పలువురు రైతులు ధాన్యం విక్రయించి 40 రోజులు గడుస్తున్నా అధికారులు నేటికీ డబ్బులు ఇవ్వడం లేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం చిట్యాలలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రైతులకు జరుగుతున్న జాప్యాన్ని వివరించారు.వనపర్తి సింగిల్విండో ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల ద్వారా ధాన్యాన్ని సేకరించి మిల్లులకు పంపిణీ చేశారన్నారు. ధాన్యం విక్రయించి 40 రోజులు గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు కాటమోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రక్రియ పూర్తి చేశాం

– సీఈఓ గోపాల్

చిట్యాలలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల దగ్గర సేకరించిన వరి ధాన్యాన్ని సివిల్ సప్లై అధికారులు సూచించిన మిల్లులకు అలాట్మెంట్ చేశాం. కొన్ని మిల్లులకు క్వాంటిటీ కంటే ఎక్కువ ధాన్యం వెడితే అలాంటి వాటిని కూడా రెక్టిఫై చేసి సివిల్ సప్లై అధికారులకు పూర్తి సమాచారం అందించాం. ఏదైనా ఆలస్యం జరిగితే సివిల్ సప్లై అధికారులను సంప్రదించవచ్చు.



# కిడ్నీ సంబంధిత బాధితురాలికి ఎమ్మెల్యే మెగా రెడ్డి పరామర్శ

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి:** కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్న బాధితురాలిని ఎమ్మెల్యే మెగా రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యేకు పిఆర్వో గా పని చేస్తున్న గోపాల్ సతీమణి యాదమ్మకు కిడ్నీలో చిన్నపాటి రాళ్లు వచ్చి కిడ్నీ ఇన్ఫెక్షన్ కు గురైంది. దీంతో తీవ్రంగా నొప్పి రావడంతో వనపర్తి వైద్యుల సూచన మేరకు హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి గురువారం అపోలో ఆసుపత్రికి వెళ్లి బాధితురాలు యాదమ్మను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అలాగే తన పిఆర్ఓ గోపాల్ కు ధైర్యం కల్పించి ఎంతటి ఖర్చయినా తానే భరిస్తానని భరోసా కల్పించారు. దీంతో ఎమ్మెల్యే మెగా రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** మండల పరిధిలోని మోజర్ల గ్రామానికి చెందిన గట్టు సామెల్ అనే వ్యక్తి అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి అంత్యక్రియలు నిమిత్తం డాక్టర్ ఆదిత్య రెడ్డి 5 ఆర్థిక సాయం అందజేసినట్లు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గట్టు మన్యం తెలిపారు. మృతుడిని పరామర్శించిన వారిలో శంకర్ రెడ్డి ఎంపీపీ రఘు ప్రసాద్ గట్టు దయాకర్ గట్టు రాజు రఘు మారెడ్డి గట్టు కృష్ణయ్య రామకృష్ణారెడ్డి ఆంజనేయులు గట్టు బాబురావు గట్టు కొండన్న సతీష్ అరవింద్ గట్టు ధనంజయ్ తదితరులు ఉన్నారు.

# పల్లెప్రపంచం జీనియస్ సీజన్ - 3 ప్రశంసాపత్రం అందుకున్న మాగి యశ్వంత్



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి బోనకల్లు,జనవరి 18:** మండల పరిధిలోని చోప్పకట్లపాలెంలో పల్లెప్రపంచం ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా జనవరి 12,13 తేదీలలో చోప్పకట్లపాలెం గ్రామంలో నిర్వహించిన జీనియస్ సీజన్ - 3 షో లో స్పెషల్ ప్రైస్ మాగి యశ్వంత్ గా పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు ప్రకటించారు.మాగి యశ్వంత్ షీల్డ్ తో పాటు పల్లెప్రపంచం ఫౌండేషన్ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ పల్లా కొండల రావు అందిస్తున్న ప్రశంసా పత్రం. ఈ కార్యక్రమంలో పల్లెప్రపంచం కార్యదర్శి బోయినపల్లి అంజయ్య, మరియు పల్లె ప్రపంచం సభ్యులు కొండేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# భగవంతు మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎం .బాల నరసింహ



**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ జనవరి18 :** తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నేటి వరకు పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన పెరమళ్ళ భగవంతు మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఏం బాల నరసింహ అన్నారు.గురువారం పెద్దపల్లి గ్రామంలో 90 సంవత్సరాలు సిపిఐ పార్టీకి సేవలందించి మృతి చెందిన పెరమళ్ళ భగవంతు మృతదేహాన్ని సందర్శించి ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయనతోపాటు రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సూర్య శంకర్ గౌడ్ తో పాటు గ్రామానికి చెందిన కామ్రేడ్స్ ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం బాల నరసింహ మాట్లాడుతూ తాలూకా కార్యదర్శిగా ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ బలోపేతానికి భగవంతుడు అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. నిజాం నవాబు పాలనకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో దున్నేవాడికి భూమి కావాలని పేద ప్రజల పక్షాన పోరాడినటువంటి నాగయ్య గౌడు అప్పటి సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు లక్ష్మణాచారి తో కలిసి పనిచేశారని గుర్తు చేశారు. పేదలకు భూములు పంచిన ఘనత ఆనాటి కమ్యూనిస్టులకు దక్కిందని ఆయన అన్నారు. ఆయన తుది శ్వాస వరకు పేద ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. భగవంతుని మృతి పార్టీకి పేద ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి

- నివాళులర్పించిన రావట్ల సత్యనారాయణ



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 18:** విశ్వ విఖ్యాత నట సార్వభౌమ తెలుగుప్రజల ఆరాధ్యదేవుడు స్వర్గీయ నందమూరి.తారక రామారావు 28 వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ బోనకల్ మండల ఆఫీస్ వద్ద స్వర్గీయ ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావుట్ల. సత్యనారాయణ మాట్లాడుతూ అన్న నందమూరి. తారకరామారావు 1982సం!! మార్చి 29 న పార్టీ స్థాపించి కేవలం 9నెలల్లో అధికారం లోకి వచ్చి బడుగు,బలహీన వర్గాలకు చట్ట సభల్లో స్థానం కల్పించి, పేదలకు పక్కా ఇళ్లు, కిలో 2/-బియ్యం, జనతా వస్త్రాలు, మండల వ్యవస్థ, రైతులకు వ్యవసాయం కొరకు హెచ్పి కి 50/- చొప్పున విద్యుత్, మహిళలకు ఆస్తిలో సగ భాగం, మహిళలకు చట్ట సభల్లో 33% రిజర్వేషన్ కల్పించారు అని మాట్లాడారు.ఈ సందర్భంగా బోనకల్ మండలంలో అన్ని గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లు అర్పించారు మరియు బోనకల్ మండల కేంద్రంలో పార్టీ ఆఫీస్ వద్ద అన్న గారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో నందమూరి. సత్యనారాయణ, మైనేని. రవికుమార్, గంగుల. శ్రీనివాసరావు,తూము. పురుషోత్తం, మందా. నరేంద్ర, సురేంద్ర, చంద్ర. ప్రసాద్, రావుట్ల. కోటాచారి, వెంకటాచారి, మామిళ్ల. కొండలరావు, దుగ్గి. భద్రయ్య, గుడారి. వెంకయ్య, కంచెటి వెంకటేశ్వర్లు, కొమ్మినేని. వెంకటేశ్వరావు. చల్లగుండ్ల. శ్రీను, భూక్యా. బాలకృష్ణ, ముక్కని. రాము, బుజ్జి తోటపల్లి. నరేష్, యంగల. కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రాముడి వర్ధంతి

- ఘనంగా నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు కళాభిమానులు..



**పాలకుర్తి,(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 18:** మండల కేంద్రంలో కళలకే వన్నెతెచ్చిన రాజకీయాలకు భాష్యం చెప్పిన దివంగత ముఖ్యమంత్రి నటరత్న నందమూరి తారక రాముడి 28వ వర్ధంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా సెంటర్ లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కళాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వాసు పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు అంతేకాకుండా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి నటరత్న, నందమూరి తారక రాముడి సేవలు మరువలేని అన్నారు. ఒక వ్యక్తిగా, శక్తిగా తెలుగు ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపజేసిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య, టిఎన్ఎస్ ఎఫ్ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం కార్యదర్శి పసులాది ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్ , దరిదే పెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామ్ రెడ్డి, పెద్ద వంగర మండల అధ్యక్షులు బయ్యన్న బిక్షపతి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు శ్రీను, యాకన్న, గౌరయ్య,కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన డా.కోట రాంబాబు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర జనవరి 18:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం కొనతమాత్కూరు గ్రామంలో దర్శి ప్రభుదాస్ కుమార్తె దివ్య, నాగార్జున ల వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తలపురెడ్డి వెంకట్రావమ్మ దశ దిన కర్మలో పాల్గొన్న నాయకులు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఎర్రుపాలెం జనవరి 18:** ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన తలపురెడ్డి వెంకట రావమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు ,వారి దశదినకర్మలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మేకల రమేష్ ,ఈ యొక్క కార్యక్రమంలో గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, జవాజి భాస్కర్ , కొర్లపాటి శ్రీనివాసరావు ,తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థులను సన్మానించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్పల్లి:** ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎన్నికైన NSUI రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, %ూజజ% వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం సన్మానించి బలపరుస్తున్నట్లు మద్దతు తెలిపారు.అసెంబ్లీలో జరిగిన నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్న ఆయన వారికి అభినందనలు తెలియజేసి తన మద్దతును ప్రకటించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేశ్వర్ రెడ్డి,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.